మల్లాది వెంకటకృష్ణమూర్తి



# తెలివయిన ప్రేమ



"ఏమిటంత విచారంగా వున్నారు?" అడిగింది రాజేశ్వరి

"నేనా? లేనే?"

రాజేశ్వరి అతనివంక చూసి చిన్నగా నవ్వి చెప్పింది

"మీరే వున్నారు చెప్పండి"

చిన్నగా నిట్టూర్చాడు గిరిధర్

"ఏదో సమస్యలే"

"ఏమిటది?"

"మా అక్కయ్య పెళ్ళి వచ్చే నెల ఎనిమిదో తారీకు కట్నంగా అయిదు వేలు పంపమంటూ రాసారు నాన్నగారు ఈ నెలాఖరులోగా పంపాలి"

"అయిదువేలేనా కట్నం?"

"పద్దెనిమిదివేలు నా వంతు అయిదు మా అన్నయ్య లిద్దరూ చెరో అయిదు తమ్ముడు అయిదు అవుతుంది"

"దీనికేనా విచారం?"

"విచారం సరియైన పదం కాదు. విషాదం మంచి సంబంధం నావల్ల పెళ్ళి ఆగకూడదు అంతే .."

కాసేపు మౌనంగా వుండి పోయారు ఇద్దరూ.

"ప్రావిడెంట్ ఫండ్‌లో లోన్ తీసుకుందామన్నా అంతా రాదు పైగా ఆరునెలలకోసారే ఇస్తారు రెండు నెలల క్రితమే నాన్నగారి వైద్యం కోసం తీసుకుని పంపాను కట్టీ తీసుకుని పంపమని రాసారు ఆయనకీ తెలుసు నా సంపాదన ఖర్చులు నాకు అకస్మాత్తుగా అయిదువేలు సంపాదించుకునేంత పరిచయాలు లేవు"

రాజేశ్వరి కాసేపు మౌనంగా ఆలోచించి చెప్పింది.

"అందుకేనా అంత మూడీగా వున్నావ్?"

తలవూపాడు గిరిధర్.

"నువ్వు చేసిన పొరపాటు ఎల్.ఐ.సిలో వుద్యోగంవస్తే. అది మానకుని ఏ.జీ. ఆఫీస్‌లో చేరటం. మా ఆఫీసులో చేరివుంటే ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవటం జీటం వచ్చేది"

"రెండేళ్ళు కావాలన్నా మళ్ళీ వినకిళ్ళి వెళ్ళడుకిదా" నిట్టూర్చాడు గిరిధర్

"ఇట్సాల్ రైట్. అయిదు వేలు నేనిస్తాను"

"నువ్వా?"

"నాకు తెలుసు నీకు మొహమాటం అడగడానికి ఈ నెలాఖరు లోగా సర్దితేచాలా?"

"ఒక్కసారి అయిదు వేలు .."

"ఆఫీస్‌లో ప్రయత్నిస్తాను అయిదు వేలు ఇచ్చే పూచీ నాది సరేనా?"

"థాంక్స్ రాజీ .. వడ్డీతోసహా నెలనెలవి తీర్చేస్తాను"

చిన్నగా నవ్వింది

"నేనిచ్చే కట్నం అనుకో పోనీ"

గిరిధర్ విస్మయంగా చూస్తూ చెప్పాడు ఆమె చేతిని మృదువుగా రాస్తూ

"డోంట్ బి సిల్లీ మనది ప్రేమ వివాహం"

"ఐస్‌క్రీం జీవితం లాంటిది ఆలస్యంచేస్తే కరిగిపోతుంది తిను" హెచ్చరించింది రాజేశ్వరి

రాజేశ్వరి రెండువేల రూపాయలు ఆఫీస్‌లో అప్పు తీసుకుంది మిగతా మూడు వేల రూపాయలు గోల్డ్‌లోన్ తీసుకుని ఇచ్చింది గిరిధర్ అన్నమాటమీద నిలబడ్డాడు నెలనెలా మాటప్రకారం రూపాయలు రాజేశ్వరికి చెల్లించసాగాడు ఆమె వద్దని వారించినా

"ప్రేమ ప్రేమే డబ్బు డబ్బే" చెప్పాడు నవ్వి

* * *

అక్కయ్య పెళ్ళికి వచ్చిన గిరిధర మిగతావాళ్ళు తమతమ వంతులు పంపారో లేదో విచారించాడు

"పంపారులేకాని నీతో మాట్లాడాలి" చెప్పాడు గిరిధర్ తండ్రి ఆయనమాటల్లో కోపం కనిపించింది

"ఏమిటి సంగతి?" అడిగాడు గిరిధర్

"చెప్తాగా"

ఆ రాత్రి గిరిధర్‌ని ఇంటివెనక వున్న నిమ్మచెట్టుకిందకి తీసుకెళ్ళి అడిగాడు అతని తండ్రి.

"నీకు పెళ్ళి తొందరగా వుందా?"

"అదేంటి నాన్నగారు అలా అంటారు?"

"రాజేశ్వరిని చేసుకుంటావా?"

"మీకెలా తెలుసు?" చిత్తర పోయాడు వెంటనే

"ఆ అమ్మాయితో నువ్వు సినిమాకి వెళ్ళటం ఇద్దరికంటపడింది. నీ పిన్నమ్మ కొడుకు చెప్పాడు చిన్న"

"అలాంటిదేం లేదు నాన్నగారు"

"మరి నీకు ఈ అడస్నే పోటు దేనికంట?" అపనమ్మకంగా అడిగాడు

అవసరమైస్తే గోల్డ్‌లోన్ తీసుకుని ఇవ్వడానికి. అందుకే బంగారం వున్న అమ్మాయితో ఈ ప్రేమ నటన. అయినటికి సమాధానం చెప్ప లేక మనసులో అనుకున్నాడు గిరిధర్.